
ఈవీ షోరూంను ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

శ్రీవెంకటేశ్వరస్వామి మోటర్స్ షోరూం ప్రారంభం

సైదాబాద్, జూలై 27(ఆంధ్రజ్యోతి): మలక్‌పేట సలీంనగర్‌లో గ్రావ్‌టన్ వారి శ్రీవెంకటేశ్వరస్వామి మోటర్స్ ఈవీ షోరూంను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఆదివారం ప్రారంభించారు. కాలుష్య నివారణలో భాగంగా విద్యుత్ వాహనాల వినియోగం పెరగాలని అన్నారు. భవిష్యత్‌లో విద్యుత్ వాహనాల వాడకం తప్పనిసరి కావచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో షోరూం నిర్వాహకుడు డి.వెంకటాచారి(గోల్డ్‌శీను), మలక్‌పేట, అంబర్‌పేట ఎమ్మెల్యేలు అహ్మద్ బలాల, కాలేరు వెంకటేష్, కార్పొరేటర్లు కొత్తకాపు అరుణా రెడ్డి, భాగ్యలక్ష్మి, గ్రావ్‌టన్ సీఈఓ పరుశరాం పాక, డైరెక్టర్లు వాసవి మైలారం, శ్రీధర్, బీజేపీ నేతలు రవీందర్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, నర్సింహ, రాజేష్ పాల్గొన్నారు.


విజయలక్ష్మి దంపతులను సన్మానిస్తున్న పీఆర్టీయూ నేతలు

ఉద్యోగి విజయలక్ష్మికి ఆత్మీయ వీడ్కోలు

సైదాబాద్, జూలై 27(ఆంధ్రజ్యోతి): మలక్‌పేట ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, హిమాయత్‌నగర్‌జోన్ ఉప విద్యాశాఖాధికారి విజయలక్ష్మి ఉద్యోగ విరమణ చేశారు. ఆదివారం కర్మన్‌ఘాట్‌లోని ఫంక్షన్ హాల్‌లో ఉపాధ్యాయ సంఘాల నేతలు ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయురాలిగా 37ఏళ్లుగా అంకితభావంతో సేవలందించి తోటివారికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. వారి శేషజీవితం సుఖమయంగా ఉండాలని కోరారు. అనంతరం విజయలక్ష్మి దంపతులను నేతలు సన్మానించారు. మండలశాఖ అధ్యక్షుడు అంజనేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శి మందడి వెంకట్‌రెడ్డి, సైదాబాద్, హిమాయత్‌నగర్ జోన్ ఉపాధ్యాయులు, వివిధ సంఘాల నేతలు పాల్గొన్నారు.


మంత్రి గడ్డం వివేక్‌కు స్వాగతం పలుకుతున్న హనుమాన్ ఆలయ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, ఈవో లావణ్య, ధర్మకర్తలు ఎనుముల రవీందర్‌రెడ్డి

హనుమాన్ ఆలయంలో మంత్రి వివేక్ పూజలు

చంపాపేట, జూలై 27(ఆంధ్రజ్యోతి): చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్‌లోని హనుమాన్ ఆలయాన్ని ఆదివారం రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్ దంపతులు సందర్శించారు. ఆలయ ఈవో ఎన్.లావణ్య, ఆలయ చైర్మన్ ఈదులకంటి సత్యనారాయణరెడ్డి, ధర్మకర్తలు, ఆలయ వేద పండితులు, అర్చకులు, సిబ్బంది మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మంత్రి దంపతులు వినాయక, ధ్యానాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ వేద పండితులు, అర్చకులు మంత్రి దంపతులకు వేదాశీర్వచనం అందించారు. ఆలయ ఈవో, చైర్మన్ మంత్రిని సన్మానించి శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, ధర్మకర్తలు ఎనుముల రవీందర్‌రెడ్డి, దుర్గారెడ్డి, నాగరాజు, దిండు ప్రవీణ్‌గౌడ్, తోకటి కిరణ్‌కుమార్, సింగంశెట్టి శ్రీనివాస్, సంతోష్‌కుమార్, ఎం.రాజేశ్వరీ, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

మారుతీనగర్‌కాలనీ సంక్షేమ సంఘం కార్యవర్గం


మారుతీనగర్‌కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన సుధాకర్‌రెడ్డి తదితరులు

చంపాపేట, జూలై 27 (ఆంధ్రజ్యోతి) : చంపాపేట డివిజన్‌లోని మారుతీనగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం లైబ్రరీ భవనంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా కందుకూరి సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా తోట కృష్ణ దొర, కోశాధికారిగా సామ శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా గూడ శివకుమార్, గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ మిగతా పూర్తిస్థాయి కార్యవర్గాన్ని త్వరలో ఎన్నుకోనున్నట్లు ఆయన పేర్కొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, జీహెచ్‌ఎంసీ అధికారులు, కాలనీ ప్రతినిధుల సహకారంతో కాలనీని మరింత అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జైపాల్‌రెడ్డి, కాలనీ మాజీ అధ్యక్షులు రఘునందన్‌రెడ్డి, నర్సింహాచారి, సుఖ్‌జీవన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.


అగ్రికల్చర్‌కాలనీలో ఎన్నికైన సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, సభ్యులను సన్మానిస్తున్న కాలనీ అధ్యక్షుడు చంద్రమోహన్‌రెడ్డి

అగ్రికల్చర్‌కాలనీ సీనియర్ సిటిజన్స్ కార్యవర్గం

చంపాపేట, జూలై 27(ఆంధ్రజ్యోతి): హస్తినాపురం డివిజన్‌లోని అగ్రికల్చర్‌కాలనీ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షుడుగా సింగిరెడ్డి నరేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖర్‌శాస్త్రీ, కోశాధికారిగా అనుతోష్, ఉపాధ్యక్షుడిగా రఘునందన్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా వి.రాజశేఖర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యుడిగా కృష్ణయ్యను ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడు సింగిరెడ్డి నరేందర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యుల చేత అగ్రికల్చర్‌కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గౌని చంద్రమోహన్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం నూతన కమిటీ అధ్యక్షుడు, కమిటీ సభ్యులను చంద్రమోహన్‌రెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో సుబ్బారావు, జితేందర్‌రెడ్డి, జగత్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, కిరణ్, ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.


మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆదివారం కంచన్‌బాగ్ డీఎంఆర్ఎల్ చౌరస్తాలో కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్‌చందర్జీ, కదారి రాంకుమార్ తదితరులు - సైదాబాద్, ఆంధ్రజ్యోతి


గోశాలలో గోవులకు అరటిపండు తినిపిస్తున్న కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి


కర్మన్‌ఘాట్ పోచమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న మంత్రి గడ్డం వివేక్ దంపతులు, ఆలయ చైర్మన్ ఎరుకల విశ్వనాథ్‌గౌడ్


భూపేష్‌గుప్తానగర్‌కాలనీలో పోచమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న కార్పొరేటర్ సుజాతానాయక్, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్


కుంట్లూర్‌లో పోచమ్మ ఆలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

వైభవంగా అమ్మవారి బోనాలు

ఫలహార బండ్ల, తొట్టెల ఊరేగింపు

పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు

ఎల్బీనగర్, జూలై 27(ఆంధ్రజ్యోతి): బోనాల పండుగను ఆదివారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. బోనాల సందర్భంగా పోచమ్మ, మైసమ్మ, మహాకాళి అమ్మవార్ల ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. నగర శివారు ప్రాంతాల్లో శ్రావణమాసం తొలి ఆదివారం బోనాల ఉత్సవాలను నిర్వహించాలన్నది సంప్రదాయంగా వస్తూ ఉన్నది. కానీ ఈ సంవత్సరం ఆషాఢ మాసం చివరి ఆదివారం నగర శివార్లలోని కొన్ని దేవాలయాల్లో బోనాల ఉత్సవాలు నిర్వహించగా మరికొన్ని ప్రాంతాల్లో శ్రావణమాసం తొలి ఆదివారం నిర్వహించారు. అందులో భాగంగా లింగోజిగూడ, సరూర్‌నగర్, ఆర్కేపురం తదితర ప్రాంతాల్లోని చిన్న, పెద్ద ఆలయాల్లో అమ్మవార్లు పూజలందుకున్నారు. అమ్మవార్ల దర్శనానికి వేలాది మంది భక్తులు బారులు తీరారు. అమ్మవార్ల పూజలు, ఊరేగింపుల్లో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బోనమెత్తుకుని వచ్చిన ఆడపడుచులు అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. డప్పు వాయిద్యాలు, పోతరాజుల నృత్యాలు, యువకుల కేరింతల నడుమ అమ్మవారి ఫలహారం బండ్ల ఊరేగింపు లింగోజిగూడ, సరూర్‌నగర్, ఆర్కేపురం తదితర ప్రాంతాల్లో కనులపండువగా సాగింది. పలు ప్రాంతాల్లో తొట్టెల ఊరేగింపుల సందర్భంగా పోతరాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. భారీ ఊరేగింపుగా తరలిన తొట్టెలు, పోతరాజుల వీరంగాలు, శివసత్తుల పూనకాలతో లింగోజిగూడ, సరూర్‌నగర్ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.


భగత్‌సింగ్‌నగర్ బోనాల వేడుకల్లో పీసీసీ ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డి తదితరులు

కర్మన్‌ఘాట్‌లో మంత్రి వివేక్ దంపతుల పూజలు

చంపాపేట: చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్ గ్రామంలోని పోచమ్మ ఆలయంలోని పోచమ్మతల్లిని మంత్రి గడ్డం వివేక్ దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. మంత్రి వివేక్ సతీమణి అమ్మవారికి


భక్తులతో కిటకిటలాడుతున్న సరూర్‌నగర్ కట్టమైసమ్మ ఆలయం

బోనం సమర్పించారు. అదేవిధంగా టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, కాంగ్రెస్ ఎల్బీనగర్ ఇన్‌చార్జి మధుయాష్కీగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ మాజీ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

హస్తినాపురం డివిజన్‌లో..

హస్తినాపురం డివిజన్‌లోని నందనవనం, భూపేష్ గుప్తానగర్‌కాలనీల్లో ప్రజలు బోనాల వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆయా ఆలయాలలో జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, కార్పొరేటర్ సుజాతానాయక్, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ తదితరులు అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

వనస్థలిపురంలో..

వనస్థలిపురం, సాహెబ్‌నగర్‌లో బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, పీసీసీ మాజీ సంయుక్త


లింగోజిగూడలో వేడుకల్లో కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి

కార్యదర్శి ముద్దగోని రామ్మోహన్‌గౌడ్, మాజీ కార్పొరేటర్లు సామ ప్రభాకర్‌రెడ్డి, జిట్టా రాజశేఖర్‌రెడ్డి, లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు.

బడంగ్‌పేట్‌లో..

సరూర్‌నగర్: బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని గుర్రం


గుర్రంగూడలో బోనాల వేడుకల్లో పాల్గొన్న మాజీ మేయర్ పారిజాతారెడ్డి తదితరులు

గూడలో బోనాల సంబరాలు అంబరాన్నంటాయి. ఇక్కడి పోచమ్మ, మైసమ్మ అమ్మవార్లకు భక్తులు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. బడంగ్‌పేట్ మాజీ మేయర్ చిగిరింత పారిజాతానర్సింహారెడ్డి, మీర్‌పేట్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, వనస్థలిపురం ఇన్‌స్పెక్టర్ శ్రీశైలం, మాజీ ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

సింగరేణికాలనీలో..

సైదాబాద్: ఐఎస్‌సదన్ డివిజన్ సింగరేణికాలనీలో పోచమ్మ ఆలయంలో బోనాల వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పరిసర బస్తీల ప్రజలు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారిని హైదరాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

శివార్లలో..

అబ్దుల్లాపూర్‌మెట్: పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలోని కుంట్లూర్‌లో నూతన పోచమ్మ ఆలయ ప్రారంభోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, క్యామ మల్లేష్ పాల్గొన్నారు. అదేవిధంగా బోనాల పండుగలో వారు పాల్గొన్నారు.

హయత్‌నగర్‌లో..

హయత్‌నగర్, మన్సూరాబాద్ డివిజన్‌లో బోనాల ఉత్సవాలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఆయా గ్రామ దేవతలకు బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆయా వార్డులోని ఆలయాలను హయత్‌నగర్, మన్సూరాబాద్ కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్‌రెడ్డి, కొప్పుల నర్సింహారెడ్డి, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ పాల్గొన్నారు.


నాగోల్ గ్రామంలోని పోచమ్మ ఆలయ బోనాల వేడుకల్లో మాజీ ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం కురుమ, సామ రంగారెడ్డి, చింతల సురేంద్రనాథ్‌యాదవ్ తదితరులు

ఎల్లమ్మను దర్శించుకున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

మన్సూరాబాద్: శ్రావణమాస బోనాల పండుగను నాగోల్, మన్సూరాబాద్ డివిజన్ల పరిధిలో ఘనంగా నిర్వహించారు. వనస్థలిపురం డివిజన్ ఎన్‌జీఓస్‌కాలనీలోని ఎల్లమ్మతల్లి ఆలయంలో ఆలయ చైర్మన్, బీఆర్ఎస్ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని గోశాలను సందర్శించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్‌రెడ్డి, మొద్దు లచ్చిరెడ్డి పాల్గొన్నారు.

బతుకమ్మకుంట రేణుకా ఎల్లమ్మ ఆలయంలో..

బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ సాహెబ్‌నగర్ బతుకమ్మకుంట వద్ద గల రేణుకా ఎల్లమ్మతల్లి ఆలయంలో బోనాల పండుగను ఆలయ కమిటీ చైర్మన్ ముద్దగౌని చంద్రకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్, కేంద్ర మాజీమంత్రి సర్వే సత్యనారాయణ, బీజేపీ సీనియర్ నాయకుడు సామ రంగారెడ్డి, మాజీ కార్పొరేటర్లు ముద్దగౌని లక్ష్మీప్రసన్నారామ్మోహన్‌గౌడ్, సామ ప్రభాకర్‌రెడ్డి, జిట్టా రాజశేఖర్‌రెడ్డి, వనస్థలిపురం ఇన్‌స్పెక్టర్ మహేష్‌గౌడ్ తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.

నాగోల్ డివిజన్‌లో..

నాగోల్ డివిజన్ పరిధిలోని పోచమ్మ, ఎల్లమ్మ, ఆలయాల్లో అమ్మవార్లకు భక్తులు బోనాలు సమర్పించారు. నాగోల్ గ్రామంలోని పోచమ్మ ఆలయంలో నిర్వహించిన వేడుకలకు ఎంపీ ఈటల రాజేందర్ విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. మహాకాళి ఆలయంలో నిర్వహించిన వేడుకలకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా, స్వప్న దంపతులు విచ్చేసి అమ్మవారికి పూజలు నిర్వహించారు. కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీ యెగ్గే మల్లేశం, బీజేపీ సీనియర్ నాయకుడు సామ రంగారెడ్డి, కార్పొరేటర్ అరుణాసురేంద్రనాథ్‌యాదవ్ పాల్గొన్నారు.


ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ మన్సూరాబాద్ యువ నాయకుడు రఘువీర్‌రెడ్డి


నాగోల్‌లోని సుధీర్‌రెడ్డి కాలనీలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు చిరంజీవి, రాజారెడ్డి

ఘనంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

మన్సూరాబాద్, జూలై 27(ఆంధ్రజ్యోతి): ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ డివిజన్ పార్టీల అధ్యక్షులు, అభిమానుల ఆధ్వర్యంలో జన్మదిన కేక్‌లను కట్ చేసి వివిధ సేవా కార్యక్రమాలను చేపట్టారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన్ను కలిసి శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సన్మానించి సుధీర్‌రెడ్డిచే కేక్‌లను కట్ చేసి జ్ఞాపికలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

యువ నేత జక్కిడి రఘువీర్‌రెడ్డి ఆధ్వర్యంలో..

మన్సూరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ యువనాయకుడు జక్కిడి రఘువీర్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బీఆర్ఎస్ నాయకులు ఆదివారం ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి శాలువాలు, పుష్పగుచ్ఛాలు అందజేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు విజయభాస్కర్‌రెడ్డి, శ్యాంసుందర్, రామచంద్రారెడ్డి, అనిల్‌కుమార్, యాదయ్య, నగేష్‌యాదవ్, ఉంద్రాతి రవి, సతీష్, అఖిల్‌యాదవ్, శివశంకర్, సాయిగౌడ్ పాల్గొన్నారు.

నాగోల్ డివిజన్ డీఎస్ఆర్ కాలనీలో..

నాగోల్ డివిజన్ దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ భవన్‌లో నిర్వహించిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు తూర్పాటి చిరంజీవి, సీనియర్ నాయకుడు అనంతుల రాజిరెడ్డిలు విచ్చేసి కేక్‌ను కట్‌చేసి ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి సుధీర్‌రెడ్డికి జన్మ


ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న కటికరెడ్డి అరవింద్‌రెడ్డి


సుధాకర్‌యాదవ్‌తో కలిసి జీహెచ్‌ఎంసీ పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న కటికరెడ్డి అరవింద్‌రెడ్డి

దిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లను అందజేశారు. కార్యక్రమంలో ఉద్యమకారుడు సతీష్‌యాదవ్, కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్, కార్యదర్శి విష్ణుచారి, శ్రీకాంత్ కృష్ణయాదవ్, మీనయ్య, పుతారుకుల రాజు, రాజ్‌కుమార్, ప్రసాద్‌యాదవ్, రమేష్‌నాయక్ పాల్గొన్నారు.

వనస్థలిపురంలో దుప్పట్ల పంపిణీ..

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని వనస్థలిపురం డివిజన్ రెడ్‌వాటర్ ట్యాంక్ వద్ద బీఆర్ఎస్ బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జి.సుధాకర్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్‌చౌదరి, శశిధర్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, మణిదీప్, గడ్డం మల్లేష్‌గౌడ్, అరుణ్‌రాజ్, రాంబాబు, నితిన్‌యాదవ్ పాల్గొన్నారు.

సుధీర్‌రెడ్డికి అరవింద్‌రెడ్డి శుభాకాంక్షలు..

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయన్ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసిన బీఆర్ఎస్ బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి ఆయనచే కేక్‌ను కట్ చేయించి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అనిల్‌చౌదరి, నాయకులు సుధాకర్‌యాదవ్, శశిధర్‌రెడ్డి, గడ్డం మల్లేష్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, శ్రీశైలం, అమర్య, భాస్కర్‌గౌడ్, యాదగిరి రాజు, సురేష్ పాల్గొన్నారు.

ఫౌల్ట్రీ వ్యాపారుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తా

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్, జూలై 27(ఆంధ్రజ్యోతి): ఫౌల్ట్రీ రంగం వ్యాపారుల సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఆదివారం పెద్దఅంబర్‌పేట్ ఔటర్‌రింగు రోడ్డు సమీపంలో కల్ బర్డ్ సింగిల్ విండో -5 రీజియన్స్ నూతన భవనాన్ని ఎమ్మెల్యే మల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫౌల్ట్రీ రంగం సమస్యలపై ఫౌల్ట్రీ ఫెడరేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి భాస్కరరావు మాట్లాడుతూ ఫౌల్ట్రీ పరిశ్రమకు ఎలక్ట్రిసిటీ, అనుమతుల విషయంలో ప్రభుత్వం మినహాయింపులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ అండదండలు లేకపోతే ఫౌల్ట్రీ పరిశ్రమ వెనక్కువెళ్లే ప్రమాదం ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే రంగారెడ్డి మాట్లాడుతూ ఫౌల్ట్రీ పరిశ్రమకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ఫౌల్ట్రీ రంగం విస్తరిస్తే స్థానికులకు మరిన్ని ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఫౌల్ట్రీ


కల్‌బర్డ్ సింగిల్‌విండో-5 రీజియన్స్ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రంగారెడ్డి

సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో నల్గొండ జిల్లా మాజీ చైర్మన్, మాజీ ఫెడరేషన్ అధ్యక్షుడు కసిరెడ్డి నారాయణరెడ్డి, రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి, ఎర్రబెల్లి ప్రదీప్‌కుమార్, సుధాకర్, గుర్రం చంద్రశేఖర్‌రెడ్డి, దివ్యకుమార్, ఫౌల్ట్రీ ఫెడరేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.


గాయని నాగేశ్వరి రూపాకులను సత్కరిస్తున్న స్వరఝరి ప్రతినిధులు

తెలుగు సినీ సంగీత ప్రియులను అలరించిన సినారే పాటల విభావరి

కొత్తపేట, జూలై 27(ఆంధ్రజ్యోతి): జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత డాక్టర్ సి.నారాయణరెడ్డి (సినారే) 94వ జయంతి(29 జులై) సందర్భంగా ఆయన పాటల విభావరి తెలుగు సినీ సంగీత ప్రియులను అలరించింది. ఆదివారం సినారే పాటల విభావరికి న్యూ నాగోల్‌లోని సీనియర్ సిటిజన్ల భవనం వేదికయింది. ఆయన కలం నుండి జాలువారిన పలు గీతాల నేపథ్యాన్ని గుర్తు చేస్తూ ముఖ్య అతిథి గాయని, పాటల్లో రాగాల విశ్లేషకురాలు నాగేశ్వరి రూపాకుల సినారే రాసిన పాటలు సాహితీ, సంగీత ప్రియులందరికీ ఆదర్శమని అభిప్రాయపడ్డారు. రాస్తూ రాస్తూ పోతాను సిరా ఇంకే వరకు.. అన్న సినారే పదాలను ఉదహరిస్తూ చివరి వరకూ సినారే అందరిలో స్ఫూర్తి నింపారని ఆమె పేర్కొన్నారు. సినారే రాసిన తొలి పాట నన్ను దోచుకుందువటే (గులేబకావళి సినిమా), ఆమె గుర్తు చేస్తూ ఆయన తెలుగులో 3వేల పాటలు పాటల ప్రియులకు అందించారన్నారు. తెలుగు జాతి మనదీ నిండుగ వెలుగు జాతి మనదీ, ఈ జీవన తరంగాలలో, గాలికి కులమేదీ తదితర సినీగీతాలను ఆమె గుర్తు చేస్తూ సినారే గీతాలు సందేశాత్మకమని విశ్లేషించారు. నాగేశ్వరిని సీనియర్ సిటిజన్స్ మహిళా ప్రతినిధులు, స్వరఝరి ప్రతినిధులు శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. స్వరఝరి కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు కొమర్రాజు జ్ఞానకుమార్, ప్రతినిధులు నూకల ప్రభాకర్, హనుమంతరావు, రామలక్ష్మి, విజయలక్ష్మి, రాజ్యలక్ష్మి, హీరంబాల తదితరులు సినారే రాసిన పాటలను పాడారు.

అడ్డదిడ్డంగా వాహనాలు పార్క్ చేస్తే చర్యలు


అక్రమంగా వాహనాలు పార్కింగ్ చేసిన డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న ఇన్‌స్పెక్టర్ మహేష్‌గౌడ్

మన్సూరాబాద్, జూలై 27 (ఆంధ్రజ్యోతి): రోడ్లపై అడ్డదిడ్డంగా వాహనాలు పార్కింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వనస్థలిపురం ఇన్‌స్పెక్టర్ మహేష్ గౌడ్ హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా రాచకొండ సీపీ జి.సుధీర్‌బాబు ఆదేశాల మేరకు ఆదివారం విజయవాడ జాతీయ రహదారిపై ఆటోనగర్ వద్ద అడ్డదిడ్డంగా పార్కింగ్ చేసిన లారీలు, ఇతర వాహనాలను తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ఇష్టం వచ్చినట్లు వాహనాలు పార్కింగ్ చేసిన వారిపై కేసు నమోదు చేసి డ్రైవర్లను హెచ్చరించారు. తనిఖీల్లో వనస్థలిపురం పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ మీర్‌పేట్ క్లస్టర్-1 కార్యవర్గం ఎన్నిక

సరూర్‌నగర్, జూలై 27(ఆంధ్రజ్యోతి): బీజేపీ మీర్‌పేట్ కార్పొరేషన్ క్లస్టర్-1 పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఆదివారం ఇక్కడ ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం జాబితాను క్లస్టర్-1 అధ్యక్షుడు పసునూరి భిక్షపతిచారి ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా బి.ప్రవీణ్, ఎస్.వెంకట్‌రెడ్డి, పి.రాజు, కె.లతాశ్రీ, ప్రధాన కార్యదర్శులుగా డి.తిరుపతిరెడ్డి, ఇంద్రావత్ రవినాయక్, కార్యదర్శులుగా ఎల్.హరితారెడ్డి, డి.జ్యోతికిషోర్, బి.దేవేందర్, వేణుగోపాల్‌రెడ్డి, కోశాధికారిగా చంద్రశేఖర్‌రెడ్డి, సభ్యులుగా కె.గోపాల్, ఎ.అనిల్, రవీందర్‌గౌడ్, నాగేష్‌యాదవ్, దాస్ జంగాల, ఎ.రాజుయాదవ్, డి.ప్రభాకర్‌రెడ్డి, సుదర్శన్‌ముదిరాజ్, కె.వెంకటేశ్‌గౌడ్‌లను ఎన్నుకున్నట్టు భిక్షపతిచారి వెల్లడించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజ్‌భూపాల్‌గౌడ్ ఆమోదంతో ఈ కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్టు ఆయన చెప్పారు. నూతన కార్యవర్గం ప్రతినిధులు నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజలకు చేరవవ్వాలని సూచించారు.